# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 27-06-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **మాదక ద్రవ్యాలు నిర్మూలించడంలో ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.**
2. **పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులపై మాదక ద్రవ్యాల ప్రభావం పడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు.**
3. **ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు మూడు జిల్లాలలో పర్యటిస్తారు.**
4. **తెలంగాణలోని నిజామాబాద్ ప్రాంత రైతుల అభివృద్ధికి పసుపు బోర్డు ఎంతగానో దోహదపడనుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.**
5. **ఆంధ్రప్రదేశ్‌లో 23 శాతం భూ భాగం పచ్చదనంతో కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ తెలిపారు.**

==========================

మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరులో నిన్న నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాలకు బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని, వాటి వ్యతిరేక ప్రచారానికి సినీనటులు, ప్రముఖులు ముందుకురావాలని కోరుతూ..

..వాయిస్..36 సెకన్లు

--------------------------

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సం నిన్ననిర్వహించారు. పార్వతీపురం మన్యం, పశ్చిమగోదావరి, పల్నాడు, ఎన్టీఆర్, చిత్తూరు, తూర్పుగోదావరి, కాకినాడ,అనకాపల్లి,అల్లూరి సీతారామరాజు,శ్రీకాకుళం, శ్రీ సత్యసాయి, విజయనగరం,డాక్టర్. బీ.ఆర్ అంబేద్కర్ కోనసీమా,కృష్ణా,కర్నూలు, విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వ అధికారులు, మంత్రులు, కలెక్టర్లు , శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రజలకు విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలన గురించి వివరించారు.

--------------------------

పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులపై మాదకద్రవ్యాల ప్రభావం పడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిన్న ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని పేర్కొంటూ...

..వాయిస్ .. 35 సెకన్లు

----------------------------

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు మూడు జిల్లాలలో పర్యటిస్తారు. ఈ ఉదయం విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాంక్లేవ్‌లో ఆయన పాల్గొంటారు. అనంతరం ఈ మధ్యహ్నం గుంటూరులోని ఆర్‌వీఆర్ & జేసీ కాలేజీలో నిర్వహించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఏపీ పోలీస్ – హ్యాకథాన్ 2025 కార్యక్రమానికి హాజరవుతారు. ఈ సాయంత్రం పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం కొండవీడు గ్రామంలో జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను పరిశీలిస్తారు.

----------------------------

తెలంగాణలోని నిజామాబాద్ ప్రాంత రైతుల అభివృద్ధికి పసుపు బోర్డు ఎంతగానో దోహదపడనుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో ఆయన నిన్న పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని కిషన్ రెడ్డి పేర్కొంటూ..

.. వాయిస్ .. 33 సెకన్లు

----------------------------

ఆంధ్రప్రదేశ్‌లో 23 శాతం భూ భాగం పచ్చదనం కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలోని దివాన్ చెరువు అటవీ శాఖ శిక్షణా కేంద్రం లో శాశ్వత భవనానికి ఆయన నిన్న శంకుస్థాపన చేశారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అటవీ భూములను పెంచడంలో, సంరక్షణలో శాస్త్రీయ నైపుణ్యం పెంచే విధంగా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తు తరాల కోసం పచ్చదనం కలిగిన ప్రాంతాల్ని అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

----------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 123వ సంచిక ఈనెల 29వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది."మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈరోజు సాయంకాలం వరకు పంపవచ్చు.

----------------------------

దేశంలో జలరవాణాకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఏపీ ఇన్ లాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో విజయవాడలో వాటాదారులు,

భాగస్వామ్య పక్షాల కన్సల్టేషన్ సమావేశం నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు, రైల్ మార్గాల్లో కార్గో సేవల కంటే జల రవాణాకు అయ్యే ఖర్చు 9 రెట్లు తక్కువ అని తెలిపారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా విజయవాడ – శ్రీశైలం మధ్య త్వరలో సీ ప్లేన్ సేవలు ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

---------------------------

తెలంగాణలోని హైదరాబాద్‌లో బోనాల పండగ నిన్న ప్రా రంభమైంది. గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక అమ్మవారికి బంగారు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

---------------------------

ఒడిస్సాలోని పూరీ నగరంలో జగన్నాధుని రధయాత్ర ఈరోజు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమాన్ని సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు ఒడిశా పోలీసు విభాగం సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేసింది. ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) వై.బీ. ఖురానియా పాత్రికేయులతో మాట్లాడుతూ… ఈ సంవత్సరం రధయాత్ర కోసం అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించామని, 10 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించామని వెల్లడించారు. కాగా రధయాత్రకు వచ్చే భక్తుల సౌకర్యార్ధం ఈస్ట్‌కోస్ట్ రైల్వే యంత్రాంగం ప్రత్యేకరైళ్లు ఏర్పాటుచేసింది.

---------------------------

ఒక దేశ సర్వతోముఖాభి వృద్ధిలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పోషిస్తున్న కీలక పాత్ర పట్ల అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈరోజు అంతర్జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల దినోత్సవం.. ఎంఎస్ఎంఈ డే నిర్వహిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు ప్రతిఏటా జూన్ 27వ తేదీన ఈ కార్యక్రమం జరుగుతోంది.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత వాతావరణ పరిస్థితిపై అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి జి.లక్ష్మి ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్… 29 సెకన్లు

మరోవైపు.. తెలంగాణాలోని కొన్ని జిల్లాల్లో రానున్న 2 రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

=====================